అధికారుల నిర్లక్ష్యం!

- తరలిపోతున్న చెరువు మట్టి
- అగని అక్రమార్కుల ఆగడాలు

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: అధికారుల నిర్లక్ష్యం ఫలితంగామట్టి యథేచ్ఛగా తరలిపోతోంది...అక్రమార్కుల ఆగడాలు రోజు రోజుకూ పెచ్చుమీరుతున్నాయి. సంబంధిత అధికారు లు నిద్రా వస్థలో వుండడంతో అక్రమార్కుల ఆగడాలు అంతే లేకుండా పోతోందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

ఏర్పేడు మండలంలోని చిందేపల్లి గ్రామ పంచాయతీలో మూడు, నాలుగు నెలల నుంచి చెరువు మట్టిని దాదాపు 600 ట్రాక్టర్ల ట్రిప్పులు, జెసిపి సాయంతో అక్రమంగా తరలించా రని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ప్రస్తుత వర్షాల కారణంగా చెరువులోని గుంతలు నిండడం తో ఎస్టీ కాలనీ ఆనుకుని ఉన్న చెరువు కలుజులో పగలు, రాత్రి మట్టిని అక్రమంగా గ్రామ మీదుగా అక్రమంగా అతి వేగంగా తరలిస్తున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తరలిపోతున్న మట్టి..

చిందేపల్లి గ్రామానికి చెందిన కొంతమంది అధికార పార్టీ పేరు చెప్పుకొని రెవెన్యూ అధికారులు కాని, ఇరిగేషన్ అధికారులకు కాని పోలీసులకు కాని ఎలాంటి సమాచారం అందించకుండా మట్టిని యథేచ్ఛగా అక్రమంగా తరలిస్తూ లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామస్తుల సమాచారం మేరకు అక్రమార్కులు గతంలో చెరువు కట్టనే తవ్వి మట్టిని సుదూర ప్రాంతాలకు ట్రిప్పు వెయ్యి రూపాయల నుంచి 1500 రూపాయలు వరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సొంత గ్రామానికి రూ.500 నుంచి వెయ్యి రూపాయలు చొప్పున వసూలు చేశారని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

అగని అక్రమార్కుల ఆగడాలు

ఇలాంటి అక్రమార్కులపై అధికారులు నిఘా వుంచాలని ప్రభుత్వం అధికారులను ఆదేశిస్తున్నా సంబంధిత శాఖ అధికారులు స్పందించకపోవడంతో అక్రమార్కుల ఆగడాలు రోజురోజుకూ పెరిగి మట్టి అక్రమ రవాణా యధేచ్ఛగా సాగుతోంది. రెండు రోజుల క్రితం ఆదివారం నుంచే మట్టి తరలింపు అక్రమంగా చేపట్టారు. అధికారులు వెంటనే స్పందించి మట్టిని తరలిస్తున్న అక్రమార్కులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో అధిక వేగంతో ట్రాక్టర్ల ద్వారా మద్యం తాగి వాహనాలు నడుపుతున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలోనూ, ప్రస్తుత ప్రభుత్వంలోనూ అక్రమార్కులు చిందేపల్లి పంచాయతీ అడ్డగా ఏర్పడిందని గ్రామస్తులు వాపోతున్నారు. పరిస్థితి పట్టించు కోకుంటే ప్రభుత్వానికి తీవ్రస్థాయి వాటిల్లే అవకాశం వుందని, ఇలాంటి అక్రమార్కులపై ఎమ్మెల్యే చొరవ చూపించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రమాదాలకు నిలయం

వర్షాకాలంలో అక్రమార్కులు చేపట్టిన మట్టి తవ్వకాలతో ఏర్పడిన గుంతల్లో వర్షపు నీరు నిండి ప్రమాదకరంగా మారుతున్నాయని ఎస్టీ కాలనీవాసులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువు పక్కనే ఉన్న ఎస్టి కాలనీ పిల్లలు చెరువులోకి వెళితే గుంతలు కనపడకుండా ప్రమాదా నికి గురయ్యే అవకాశం వుందని, అధికారులు స్పందించి మట్టి

అనుమతులు లేకుండా చెరువు మట్టిని తరలిస్తున్న అక్రమార్కులు

అక్రమ తవ్వకాలను అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వీఆర్వోతో వాగ్వివాదం

రెండు రోజుల క్రితం మట్టి అక్రమ తవ్వకాల సమాచారం అందుకున్న చిందేపల్లి వీఆర్వో మునుస్వామి అక్కడికి వెళ్లి మట్టిని అక్రమంగా తరలిస్తున్న అక్రమార్కు లను నిలదీసి అడ్డుకున్నారు. అదే సమయంలో అక్రమార్కు లు తాము అధికార పార్టీకి చెందిన వారమని వీఆర్వోతో వాగ్వివాదానికి దిగారు. దీంతో వీఆర్వో అవాక్కయి వెనుదిరి గారు. ఎటువంటి సూచనలు లేకుండా మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని విఆర్వో వారిని హెచ్చరించారు.

క్రైం న్యూస్

లారీ ఢీకొని యువకుడికి గాయాలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : లారీ ఢీకొని యువకుడికి గాయాలైన సంఘటన గూడూరు రూరల్ పరిధిలోని చెమిర్తి గ్రామం వద్ద సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం మేరకు చెమిర్తి గిరిజన కాలనీకి చెందిన మొలకల సురేష్ అనే యువకుడు తన బండి వద్ద నుండి ద్విచక్ర వాహనంలో బయలు దేరి చెమిర్తి నుండి గూడూరు కి వెళ్లే ప్రధాన రోడ్డు మార్గంలో వెళుతుండగా అదే మార్గంలో వెంకట గిరి నుండి గూడూరు కి వెళుతున్న లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో యువకుడు రోడ్డు పక్కన పడిపోయాడు. దీంతో స్థానికులు హుటా హుటిన 108 ద్వారా స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు.

బెల్ట్ షాప్ నిర్వాహకుడు అరెస్ట్

182 మద్యం, 17 బీర్ బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - చంద్రగిరి: చంద్రగిరి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పరిధిలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుండి 182 మద్యం బాటిల్స్, 20 బీరు బాటిల్స్ స్వాధీనం చేసుకున్నట్టు చంద్రగిరి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ పణీంద్ర తెలిపారు. ఆదేశాల మేరకు చంద్రగిరి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో బెల్ట్ షాపుల నిమిత్తం చంద్రగిరి ఎస్ఐ, ఏసీ ఎన్ఫోర్స్మెంటు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ సంయుక్తంగా దాడులు నిర్వహించి చంద్రగిరి మండలంలోని పల్లిలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న కలతూరు రాముడు అరెస్టు చేసి 32 మద్యం బాటిళ్లను, యర్రావారిపాళ్యం మండలంలో మల్లోళ్లపల్లెలో శేఖర్ అను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి ఐదు(5) బీరు బాటిళ్లను, 8 మద్యం బాటిళ్లను మునల సుబ్బారెడ్డి అరెస్టు చేసి అతని వద్ద నుండి 142 మద్యం బాటిల్లను 12 బీర్ బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసినట్లు ప్రొ హిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్ఐ పణీంద్ర తెలిపారు. ఈ దాడులలో చంద్రగిరి ఎక్సైజ్ స్టేషన్ ఎస్ఐ ఎం సుధాకర్ రావు, కె గిరి, హెడ్ కానిస్టేబుల్ కె జానకి రామ్, ఎన్ నజీర్లు సిబ్బంది ఏసీ ఎన్ఫోర్స్మెంటు ఇన్స్పెక్టర్ జహార్ బాబు, ఎస్ఐ పుష్ప ,హెడ్ కానిస్టేబుల్ బి.ఎం కృష్ణయ్య సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: సమీప బంధువుల దహన సంస్కారాలకు హాజరై తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా గుర్తు తెలియని కారు ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన పెద్ద కన్నలి ఎస్టీ కాలనీ రేణిగుంట– నాయుడుపేట ప్రధాన రహదారిపై సోమవారం చోటు చేసుకుంది. టూ టౌన్ సీఐ వెంకటేశ్వర్లు కథనం మేరకు తొట్టంబేడు మండలంలోని బసవయ్యపాలెం ఎస్టీ కాలనీకి చెందిన సుబ్రహ్మణ్యం (25) ట్రాక్టర్ డ్రైవరుగా జీవనం సాగిస్తున్నాడు. పెద్దకన్నలి ఎస్టీ కాలనీలో తన సమీప బంధువు మృతి చెందడంతో దహన సంస్కారాలకు హాజరయ్యాడు. తిరిగి స్వ గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళుతూ రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని కారు ఢీకొంది. దీంతో రోడ్డుపై గాయాలతో పడి ఉన్న సుబ్రహ్మణ్యం మీద మరో గుర్తు తెలియని వాహనం దూసుకుపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కత్తిపోట్లకు గురైన విద్యార్థి మృతి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: స్నేహితుల చేతిలో కత్తిపోట్లకు గురై తిరుపతి రుయాలో చికిత్స పొందుతున్న డిగ్రీ విద్యార్థి విష్ణువర్ధన్ సోమవారం రాత్రి మృతి చెందాడు. తొట్టంబేడు మండల కేంద్రంలోని సాయి బాబా గుడి సమీపంలో ఈ నెల 6వ తేదీ సాయంత్రం డిగ్రీ విద్యార్థులు పుట్టినరోజు వేడుకల పేరిట గొడవ పడ్డారు. ఈ గొడవలో డిగ్రీ బీఏడిఎస్ మొదటి సంవత్సరం చదువుతున్న విష్ణువర్ధన్(18)పై కయ్యూరు జగన్, వాసుదేవ, మునిరాజ, కాలి భరత్ కుమార్ లు కత్తితో దాడి చేశారు. తీవ్ర గాయాలపాలైన విష్ణువర్ధన్ను మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు. ఆరు రోజుల పాటు మృత్యువుతో పోరాడి సోమవారం రాత్రి తుది శ్వాస విడిచాడు.

ఇసుక లారీ సీజ్

డ్రైవర్, క్లీనర్ అరెస్ట్

ప్రజాశక్తి - చంద్రగిరి: మండలంలోని గాదంకి టోల్ ప్లాజా వద్ద అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీని చంద్రగిరి పోలీసులు సీజ్ చేసి స్టేషన్కి తరలించారు. పోలీసులు టోల్ ప్లాజా వద్ద అనుమానంతో వాహనాలను తనిఖీ చేస్తుండగా లారీ నిండుగా లోడ్డు వేసుకుని పైన ప్లాస్టిక్ పట్టా కప్పుకుని టోల్ ప్లాజా వద్ద ఉండడంతో అనుమానంతో పోలీసులు లారీని పరిశీలించారు. పరిశీలనలో లారీ ఇసుక నింపుకుని తిరుపతి నుండి బెంగళూరుకి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు వెల్లడయ్యింది. లారీ డ్రైవర్ ని క్లీనర్ ని అదుపులోకి తీసుకుని, కేసు దర్యాప్తు చేస్తున్నామని చంద్రగిరి పోలీసులు తెలిపారు.

చంద్రగిరిలో భారీ చోరీ

ప్రజాశక్తి -చంద్రగిరి: చంద్రగిరి ప్రశాంతనగర్లో ఆదివారం రాత్రి భారీ చోరీ జరిగింది. బాధితుడు ఆదిని పూర్ణ సాయి తేజ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. తమ ఇంటికి తాళం వేసుకొని ఈ నెల 6వ తేదీ తన తల్లిదండ్రులు ప్రస్తుత్తు, వెంకటరమణలు తన తమ్ముడు చక్రధర సాయి వసతిన్నట్లు ఎరిగాలు, 11వ తేదీ సోమవారం ఉదయం యథాప్రకారం తమ ఇంటి పని మనిషి తమ ఇంటికి వచ్చి చూడగా ఇంటి ప్రహరీ గోడ గేటుకు వేసిన తాళాలు అలానే ఉండగా దుండగులు ప్రధాన ద్వారానికి ముందు గ్రిల్ గేటుకు వేసిన తాళాలు, ఇంటి తలుపు తాళాలు పగలగొట్టి ఇల్లు తెరిచి ఉండటాన్ని పని మనిషి గమనించింది. ఈ విషయాన్ని చుట్టుపక్కల వాళ్లకు పనిమనిషి తెలిపింది. తమ పక్కింటి వాళ్లు బెంగళూరులో ఉంటున్న పూర్ణ సాయి తేజకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. హుటాహుటిన చంద్రగిరిలోని తమ ఇంటికి చేరుకుని పూర్ణ సాయి తేజ వచ్చిచూడగా ఇంటి గ్రిల్ గేటుకు తలుపుకు వేసిన తాళాలు పగల గొట్టి తలుపులు తెరిచి ఉండటాన్ని గమనించారు. లోపలికి వెళ్లి చూడగా కబోర్డ్ లాకర్ లో తన తల్లి ఉంచిన సుమారు పది లక్షల రూపాయల విలువచేసే బంగారు ఆభరణాలు, వెండి ఆభరణాలు, నగదు రూ.50 వేలు కనిపించ లేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. చంద్రగిరి పోలీసులు వేలిముద్ర నిపుణులు సంఘటన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలిం చారు. పూర్ణ సాయి తేజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

IN THE COURT OF THE ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION): TIRUPATI
I.P.No. 25 /2019

Between:
M.Krishna Kumari ...Petitioner
And:
C.Ankamma (Died) & 2 others ...Respondents

Notice to the proposed Respondent No.3

To
C.Suresh, S/o C.Kamu Naidu, D.No.8/156/1, G.R. Complex, Shop No.5, Opp. More Super Market, M.R.Palli Circle, Tirupati Urban Mandal & District.

Please take notice that the above-named petitioner filed I.P. No.25/2019 on the file of above said Hon'ble Court against one C.Ankamma and another for committing act of Insolvency and after death of said C.Ankamma you are added as respondent No.3 as per orders in I.A.No.227/2021. Now the matter is posted for your appearance before the above said Hon'ble Court on 26-11-2024 at 10:30AM either in person or through your counsel. In the event of your failure to appear before the Hon'ble court on that date, the matter will be decided in your absence as ex-Parte.

Hearing Date: 26-11-2024
(By Order of the court)
M.N.Mani, B.A.L., B.L.,
Advocate for Petitioner/Petitioner, Tirupati

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT TIRUPATI
I.A.No.572 of 2023, O.S.No. 97 of 2023

Between
A.Venkatesh, S/o.A.Subramanyam Reddy, Hindu, aged about 31 years, Business, D.No.12-4-522, Bandla Street, Tirupati-517501, Tirupati District. ...Petitioner/Plaintiff

And

G. Bala Prasad, S/o.G.Krishnaiah, Hindu, aged about 43 years, Private Employee, working at Government Wine Shop, Tirupati Municipal Corporation, Retailer code No.10124, Opp. Mahadev Gift & Fancy shop, Jeeva Kona Road, Tirupati, Tirupati District and Residing at D.No.8-71-3D, 3rd Line, Srinagar Colony, Tirupati, Tirupati District, A.P. ...Respondent/Defendant

Notice to the Respondent/Defendant:-

G. Bala Prasad, S/o.G.Krishnaiah, Hindu, aged about 43 years, Private Employee, working at Government Wine Shop, Tirupati Municipal Corporation, Retailer code No.10124, Opp. Mahadev Gift & Fancy shop, Jeeva Kona Road, Tirupati, Tirupati District and Residing at D.No.8-71-3D, 3rd Line, Srinagar Colony, Tirupati, Tirupati District, A.P.

Sir,

Please take notice that the petitioner/defendant filed the above I.A.No.572 of 2023 in O.S.No.97 of 2023 filed against you for amendment of Plaint is posted to 25-11-2024 for your appearance either in person or through counsel for objections if any before the Honourable Court at 10-30 A.M. If you fail to appear at 10-30 A.M, on 25-11-2024 before the said Court, hearing will be conducted and you will be set exparte.

This is the order of the Honourable Court.
Hearing Date: 25-11-2024
M. KANNAN, B.A., LL.B.,
Advocate, Tirupathi.

విద్యార్థుల ప్రతిభ అభినందనీయం: ప్రిన్సిపాల్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : విద్యతో పాటు సాంస్కృతిక, కళ రంగాలలో విద్యార్థులు ప్రతిభ చూపడం అభినందనీయమని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జి కోటేశ్వరయ్య పేర్కొన్నారు. ఎస్వియూనివర్సిటీలో ఆదివారం నిర్వహించిన అంతర్ కళాశా లల సాంస్కృతిక పోటీలు 'యువతరంగం 2024'లో పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల బిఎస్సి తృతీయ సంవత్సర విద్యార్థిని టి లీలావతికి రంగోలీ పోటీలో తృతీయ స్థానం లభించింది. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కోటేశ్వరయ్య మాట్లాడుతూ కళాశాలకు మంచి పేరు తీసుకురావడం గర్వకారణమని పలువురు అనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కల్చరల్ కమిటీ సమన్వయకర్త డాక్టరు ఆరివిజయశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ సావిత్రి, వి వీరయ్య, శ్రీనివాసులు, జ్యోతి, లక్ష్మీశా, అధ్యాపకులు లీలావతిని అభినందించారు.

'సులభ పాఠ్యాంశాల తయారీకి సలహాలు ఇవ్వండి'



మాట్లాడుతున్న డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ప్రభాకర్రాజు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : విద్యార్థులకు కాలానికి అను గుణంగా ఉండి సులభంగా చదువుకునేందుకు వీలుగా పుస్తకాల తయారు చేసేందుకు సలహాలు ఇవ్వాలని పుత్తూరు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రాజు తెలిపారు. పుత్తూరు బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి నూతన పాఠ్యపుస్తకాలపై తెలుగు భాషోపాధ్యా యులకు ఒక రోజు వృత్యంతర శిక్షణ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠ్య పుస్తకంలోని వివిధ అంశా లను విద్యార్థికి ఎలా నేర్పాలన్న అంశంపై సూచనలు, మెళకువలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు భువనేశ్వరి, శిక్షణ ఉపాధ్యాయులు నరసింహులు, పాండు రంగస్వామి, గంగాధరంతో పాటు, వడమాలపేట, పుత్తూరు, నారాయణవరం, పిచ్చాటూరు, నాగలాపురం, సత్యవేడు మండలాల తెలుగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు హిమజలో ప్లేస్మెంటు డ్రైవ్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక కళ్యాణపురంలోని హిమజ డిగ్రీ కళాశాలలో మంగళవారం క్యాంపస్ ప్లేస్మెంటు డ్రైవ్ నిర్వహించనున్నట్లు కళాశాల ఛైర్మన్ ఎం సురేందర్ రాజు, ప్రిన్సిపాల్ లోకనాథం సోమవారం తెలిపారు. ఈ డ్రైవ్ లో ఫస్ట్ సోర్స్ సొల్యూషన్స్ లిమిటెడ్ అనే సంస్థ పాల్గొంటుందని, ఆసక్తిగల అభ్యర్థులు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలనని, వారు 2021-22, 2022-23, 2023-24, 2024-25 సంవత్సరాలలో ఉత్తీర్ణులైన వారు అర్హులని సూచించారు. అభ్యర్థులు వివరాలకు నెంబర్లు 9440799409, 9866450460, 9885835494 ఫోను నెంబర్లకు చేయాలని సూచించారు.

నేషనల్ వెల్ బీయింగ్ కంక్లేవ్కి ఎన్ఎస్యు విద్యార్థులు

ప్రజాశక్తి - క్యాంపస్ : ఐఐటి హైదరాబాదులో ఈనెల 9,10వ తేదీల్లో నిర్వహించిన ప్రథమ జాతీయ కంక్లేవ్ కి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం విద్యార్థులు పాల్గొన్నారు. ఈ రెండు రోజుల కంక్లేవ్ లో విశ్వవిద్యాలయం తరపున ప్రత్యేకించి వెల్ బీయింగ్ ఉత్తమ పనులు విశ్వవిద్యాలయం ద్వారా విద్యార్థుల ఉన్నతికి, సంస్కృత వ్యాప్తికి, సమాజానికి సేవ చేస్తూ ముందుకు వెళుతుందో అనే అంశాన్ని వివరిస్తూ ఒక ఎగ్జిబిషన్ స్టాల్ ను కూడా అక్కడ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అనేకమంది అకడమిషన్స్, పబ్లిక్ స్టూడెంట్స్, రీసెర్చ్ స్కాలర్స్, ఇతరులు విచ్చేసి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయ ఔన్నత్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆధ్యాత్మికంగా, శాస్త్రీయ పరంగా శారీరిక, మానసికంగా దృఢత్వం తదితర అంశాలపై సంస్కృత శాస్త్రాలలో తెలిపిన విషయాలను ఇక్కడ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టరు జి.నాగలక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్, డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ నేతృత్వం వహించి విద్యార్థులను ఈ కంక్లేవ్ తీసుకెళ్లారు. జి.వెంకట మృదుల రీసెర్చ్ స్కాలర్ ఆఫ్ సాంఖ్యయోగ, ఎం.ఈశ్వర్ ప్రకాష్ బీఎస్సీ యోగ విద్యార్థులు విశ్వవిద్యాలయం తరుపున పాల్గొన్నారు.

క్రీడలతో నాయకత్వ విలువలు పెంపు : విసి

ప్రజాశక్తి -క్యాంపస్ : విద్యార్థుకు క్రీడలతో నాయకత్వ విలువలు పెంపొందుతాయని ఎన్జీ రంగా వ్యవసాయ వర్సిటీ ఉపకులపతి డాక్టర్ ఆర్. శారద జయలక్ష్మి దేవి అన్నారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలల మధ్య క్రీడలు సాహిత్య, సాంస్కృతిక సమ్మేళనం 2024-25 ను ఎన్జీ రంగా వ్యవసాయ వర్సిటీ ఉపకులపతి డాక్టర్ ఆర్. శారద జయలక్ష్మి దేవి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులలో నాయకత్వపు లక్షణాలను పెంపొందించడానికి దోహదం చేస్తాయని, బృందంగా ఏర్పడి పని చేసే సంస్కృతిని, ఆరోగ్యకరమైన పోటీని పెంపొందించడానికి శారీరక, మానసిక దృఢత్వానికి బీజం వేస్తుందని తెలిపారు. ఎస్వియూ విసిఅప్పారావు మాట్లాడుతూ క్రీడలు, సాంస్కృతిక పోటీలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులు తమలోని ప్రతిభను ప్రదర్శించడానికి సరైన వేదిక అని విద్యార్థులలో సృజనాత్మకత పెరుగుతుందని, బృంద లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు.

నెలవలకు పరామర్శ

ప్రజాశక్తి -నాయుడుపేట: సూళ్లూరుపేట టిడిపి ఇన్ఛార్జి, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంను మాజీ ఎమ్మెల్సీ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాకాటీ నారాయణరెడ్డి సోమవారం నాయుడుపేట లోని నెలవల నివాసంలో ఆయనను కలిసి పరామర్శించారు. నెలవల సుబ్రహ్మణ్యం ఇటీవల చెన్నైలో అనారోగ్యం కారణంగా శస్త్ర చికిత్స చేయించుకుని నాయుడుపేటలోని ఆయన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం అందరికి తెలిసిందే గత కొన్ని రోజులుగా పలువురు నాయకులు ఆయనను పరామర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్సీ పాకాటి నారాయణరెడ్డి నియోజకవర్గంలోని కొంత మంది నాయకులతో కలిసి ఆయనను పరామర్శించి త్వరగా కోలుకొలుకోవాలని ఆకాంక్షించారు. ఆయనతోపాటు ఎస్జె జ్యువెలరీ అధినేత రాజేష్, దేవారెడ్డి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

వైసీపీకి వినోద్ కుమార్ రెడ్డి రాజీనామా

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, అనుచరవర్గం వైసీపీ నేతలు, ఎంపిటిసి, సర్పంచ్, మాజీ సర్పంచ్ లు 32 మంది కలిసి వైసీప్పీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా గూడూరు నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, ఆయన అనుచరవర్గాన్ని టీడీపీ లోకి రావాలని ఆహ్వానించారు. దీంతో త్వరలోనే నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి టీడీపీ తీర్థం పుచ్చుకోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్లతో మాట్లాడి తేదీని ప్రకటిస్తామని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తెలిపారు.

అబుల్ కలామ్ ఆజాద్ సేవలు శ్లాఘనీయం: కలెక్టర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ సేవలు విద్యా వ్యవస్థలో, ముస్లిం మైనారిటీల సంక్షేమంలో శ్లాఘనీయం అని కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ పీజీ ఆర్ ఎస్ హాల్ నందు మైనారిటీ సంక్షేమ శాఖ వారు ఏర్పాటు చేసిన మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతి కార్యక్రమంలో జేసి శుభం బన్సల్ సంబంధిత అధికారులతో కలిసి పాల్గొని వారి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ మొదటి విద్యా శాఖ మంత్రి గా పనిచేసి, గొప్ప విద్యా విధానానికి మంచి పునాది వేశారని, నిరక్షరాస్యత నిర్మూలనకు, ముస్లిం మైనారిటీల సంక్షేమానికి ఎనలేని కృషి చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ ఎడి లక్ష్మీ నారాయణ, ఎస్డిసి దేవేంద్ర రెడ్డి, డీఎంహెచ్వో శ్రీహరి, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : భారతదేశ మొదటి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ను యువత ఆదర్శంగా తీసుకోవాలని మహ్మదీ యన్ వెల్ఫేర్ నెట్ వర్క్ గౌరవ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్ పేర్కొన్నారు. గూడూరు చిల్లకూరు శేషమ్మ మున్సిపల్ హైస్కూల్లో సోమవారం జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మహమ్మదీయన్ వెల్ఫేర్ నెట్వర్క్ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. అనంత రం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో నెట్వర్క్ ఫౌండర్, దర్గా కమిటీ అధ్యక్షులు రియాజ్ అహ్మద్, కార్యదర్శి

మాట్లాడుతున్న మహ్మదీయన్ వెల్ఫేర్నెట్ వర్క్ నాయకులు

షేక్ షానవాజ్ , చిల్లకూరు మండల విద్యాశాఖ అధికారి రావూఫ్, హెచ్ఎం శ్రీనివాసులు, పిడి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

తడ: తడ మండలంలోని కసింగాడు కుప్పంలో నేషనల్ ఎడ్యుకేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఎంపీ యూపీ స్కూల్ కాసింగాడు కుప్పంలో అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదిన సందర్భంగా నేషనల్ ఎడ్యుకేషన్ డే ను నిర్వహించి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు పి రఘురామయ్య, ఉపాధ్యాయులు ఎస్ డి కరిముల్లా, బి సుధాకర్, ఎం సుబ్రహ్మణ్యం, తిరుపతి, వి ఎస్ ఆర్ దాస్, సంధ్యాలక్ష్మి పాల్గొన్నారు.

ఆవు దూడ అడ్డొచ్చి రోడ్డు ప్రమాదంలో భార్య మృతి

భర్తకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి -రామచంద్రాపురం: రోడ్లపై ఆవులు, మేకలు, కుక్కలు విచ్చల విడిగా తిరగడం వల్ల రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. మండలంలోని రామచంద్రాపురం రాయలచెరువు రోడ్డు పై ద్విచక్ర వాహనంలో తిరుపతికి డ్యూటీకి వెళుతుండగా గంగమాంబ పురం వద్ద ఆవు దూడ స్కూటరుకు అడ్డంగా రావడంతో జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్య కామసాని కమలమ్మ (26) మృతి చెందింది. భర్త సుబ్రహ్మణ్యం రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన సోమవారం చోటుచేసుకుంది. రామచంద్రాపురం ఎస్ హెచ్ ఓ వసంత్ కథనం మేరకు.. చిత్తూరు జిల్లా, వెదురు కుప్పం మండలం గుంతల చేను గ్రామానికి చెందిన కామసాని సుబ్రహ్మణ్యం రెడ్డి, భార్య కామసాని కమలమ్మ తిరుపతి అపోలో మెడికల్ షాప్ లో సేల్స్ మాన్ డ్యూటీకి హాజరయ్యేందుకు ద్విచక్ర వాహనంలో తిరుపతికి వెళుతుండగా గంగ మాంబాపురం వద్ద స్కూటర్కి ఆవు, దూడ అడ్డంగా పరుగులు తీసింది. స్కూటర్ అదుపుతప్పి కింద పడింది. దీంతో వెనుక వైపు కూర్చొన్న భార్య కామసాని కమలమ్మ రోడ్డుపై వెనక్కు పడడంతో తలకు తీవ్ర గాయమైంది. సుబ్రహ్మణ్యం రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108కు ఫోన్ చేయడంతో వాహనం రావడానికి ఆలస్యం కావడంతో రామానాయుడు కండ్రిగ గ్రామ టిడిపి యువ నాయకుడు లెక్కల దినేష్ చౌదరి రామచంద్ర పురానికి కారులో వస్తుండగా స్థానికులు క్షతగాత్రులను తిరుపతికి తరలించాలని కోరారు. వారిని తన కారులో తీసుకెళుతుండగా 108 వాహనం రావడంతో క్షతగాత్రులను అందులో ఎక్కించి తిరుపతి రుయా హాస్పిటల్ తరలించారు. రుయా వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహిం చిన కామసాని కమలమ్మ మృతి చెందినట్లు నిర్ధారించారు. భర్త సుబ్రహ్మణ్యం రెడ్డి తిరుపతి రుయా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఆర్ సి పురం పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా ద్విచక్ర వాహనం మాత్రమే ఉండడంతో ఆవాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించారు. వసంత్, మహేష్ లు రుయా హాస్పిటల్ వెళ్లి విచారించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆదివారం సెలవు దినం కావడంతో భార్యాభర్తలు ఇద్దరూ స్వగ్రామానికి వెళ్లి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.

స్కూలు స్థలం కబ్జా

- ఇంటి నిర్మాణం - స్పందించని అధికారులు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ :

పట్టణంలోని మున్సిపాల్టీ 13 వార్డు ఎన్టీఆర్ కాలనీ గుట్ట పోరంబోకు భూమిలో స్కూలు స్థలానికి కేటాయించిన స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయి. సంబంధిత మున్సిపల్ కౌన్సిలర్ బాలసుబ్రహ్మణ్యం గత నెలలో పుత్తూరు తహశీల్దారుకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలూ తీసుకోదన్నారు. ఆ స్థలానికి సచివాలయం సెక్రటరీ సర్వే రిపోర్ట్స్ పట్టాలు లేకుండా విద్యుత్ సర్వీస్ కు అనుమతులు (ఎన్వోసీ) ఇవ్వడం ఏ మేరకు అధికారులు కబ్జాదారులకు సహకరిస్తోందో తెలుసుకోవచ్చు.(ఇంటి నిర్మాణం చేపట్టిన తర్వాత , ఇంటి పన్ను విధించిన తర్వాత విద్యుత్ శాఖ కనెక్షన్ ఇవ్వాలి) కానీ అలా కాకుండా సచివాలయం సెక్రటరీ రెవెన్యూ సెక్రటరీ విలేజ్ సెక్రటరీ ఇందుకు భిన్నంగా వుంది. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు భవిష్యత్తులో గుడి, బడి చెత్త పోయడానికి స్థలం, ఆట స్థలం, పార్కులు భూ కబ్జాలు కాకుండా ప్రభుత్వ స్థలాలను కాపాడాల ని స్థానికులు కోరుతున్నారు.

పాఠశాల స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టిన దృశ్యం

సైబర్ క్రైమ్పై అవగాహన

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: బిఎన్ కండ్రిగ ఎస్ఐ విశ్వనాథనాయుడు బుచ్చినాయుడు కండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నెలవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కాటూరు పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై డిజిపి ద్వారకా తిరుమల రావు ద్వారా సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు క్రైమ్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదివి గొప్ప స్థాయిలో ఉండి పది మందికి సహాయపడాలని ఆకాంక్షించారు. విద్యార్థి మత్తుకు, గంజాయి లాంటి ఇతర అలవాట్లకు లోనుకాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు వెయ్యి మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల రమణయ్య , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

దొరవారిసత్రం: సైబర్, క్రైమ్ నేరాలపై రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు రాష్ట్ర రాజధాని నుండి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఎస్ ఐ అజయ్ కుమార్ మండల పరిధిలోని మావిళ్ళపాడు ఆదర్శ పాఠశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అప్రమత్తంగా ఉండాలని ఆయన వీడియో కాన్ఫరెన్స్ లో వివరించారు.

గూడూరు టౌన్ : విద్యార్థులు సైబర్ నేరాలకు మోసపోకుండా వీటిపై అవగాహన కలిగివుండాలని రెండో పట్టణ సీఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక సెయింట్ మేరీస్, బాలాజీ, స్వర్ణాంధ్రభారతి, ఎస్ కేఆర్ ప్రభుత్వజూనియర్ కళాశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐలు గోపాల్, సుబ్రమణ్యంరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి సాగు కూరగాయల మార్కెట్ ఏర్పాటు

ప్రజాశక్తి -రామచంద్రపురం: మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ ఆవరణలో ప్రకృతి వ్యవసాయ శాఖ డిపిఎం షణ్ముగం ఆదేశాల మేరకు ప్రకృతి వ్యవసాయ శాఖ మండల సిబ్బంది ప్రకృతి సాగుతో తయారుచేసిన కూరగాయలు మార్కెట్ను సోమవా రం ఏర్పాటు చేశారు. ఈ స్థానంలో సేంద్రీ య వ్యవసాయ పద్ధతులతో సాగుచేసిన కూర గాయల పంటలైన కూరగాయలు, ఆకుకూరలను స్టాల్లో రైతులు ఉంచాలన్నారు. ఈ స్టాల్ ను ఎంపీడీవో ఇందిరమ్మ, తహశీల్దారు వెంకటరమణ ప్రారంభించారు. అనంతరం పలువురు కూరగా యలను కొనుగోలు చేశారు. ఈ సందర్భం గా ఏటీఎంలు రంగయ్య , సుజాత మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించిన కూరగా యలను, ఆకుకూరలను ఆహారంగా తీసుకోవడం ద్వారా చక్కని ఆరోగ్యమైన పొంద వచ్చాన్నారు. ఈ స్టాల్ సాగుతుందని పే ర్కొన్నారు. మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ శాఖ ఎంటీలు, యూనిట్ ఇన్ఛార్జిలు, ఐసిఆర్పిలు పాల్గొన్నారు.

ప్రకృతి సాగు కూరగాయలను కొనుగోలు చేస్తున్న ప్రజలు

హాస్టల్ విద్యార్థులకు వస్తువులు వితరణ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి నగర పరిధిలోని జీవకోనలో రియల్స్ సంస్థ ఆధ్వర్యం లో నడుపుతున్న నేతాజీ సుబాష్ చంద్రబోస్ బాలికల హాస్టల్ విద్యార్థి నులకు లలితచంద్ర, మరికొందరి సహకారంతో నేతాజీ సుభాష్ చంద్రబోస్ అవాసియా విద్యాలయానికి రూ.86 వేల రూపాయల విలువైన 2 కంప్యూటర్లు, 8 స్టడీ చైర్లు, 2 వాటర్ హీటర్లు, 25 స్టడీ మెటీరియల్స్, 10 కిలోల వంటనూనె, 10 కంది పప్పు, 10 కిలోల పెసర పప్పు,10 కిలోల చక్కెర, డ్రాయింగ్ షీట్లు, క్రీడా పరికరాలను అందించారు. మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు చేశారని రియల్స్ సంస్థ అధినేత సాకం కృష్ణమూర్తి, వార్డెన్ హేమావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ జె. శైలజ పాల్గొన్నారు.

కౌలు రైతులకు రూ. 20 వేలు ఇవ్వాలి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : కౌలు రైతులకు పంట సాగు పెట్టుబడికి రూ.20 వేలు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా నాయకులు గోవిందస్వామి పేర్కొన్నారు. ఈ మేరకు కౌలు రైతులకు 20 వేల రూపాయలు ఇవ్వాలని కోరుతూ పుత్తూరు మండల తహశీల్దారు వెంకటేశ్వర్లుకు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు గోవింద్ స్వామి, కౌలు రైతుల సంఘం పుత్తూరు మండల నాయకులు డి మహేష్ మాట్లాడుతూ గాలేరి– నగరి ప్రాజెక్ట్ను పూర్తి చేసి రైతులకు నీరు అందించాలని కోరారు. వేణుగోపాలపురం సాగర్ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని కోరారు. పుత్తూరు మార్కెట్ యార్డులో రైతులకు షెడ్యూల్ ఏర్పాటు చేసి రైతుల రవాణాకు రోడ్లను బాగు చేయాలని సూచించారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతుకు 20 వేల రూపాయలు పెట్టుబడి సాయం అందించాలని కోరారు. రబీ సీజన్లో రైతుల పంటల సాగుకు బీమా సొమ్ము ప్రభుత్వమే భరించే రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం నాయకులు డి మహేష్, నాయకులు భాస్కర్, కృష్ణారెడ్డి, కాశి పాల్గొన్నారు.

పుత్తూరు తహశీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న కౌలు రైతు సంఘం నాయకులు

తిరుపతి డెస్క్: కౌలు రైతులకు 20 వేల రూపాయలు పంట సాయం అందించాలని కోరుతూ నారాయణవనం ఆర్ఐకి రైతు సంఘం నాయకుల గోవిందస్వామి రెడ్డి సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎన్నికల్లో కూటమి నాయకులు ప్రకటించిన విధంగా కౌలు రైతులకు రూ.20 వేలు పంట సాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు డి మహేష్, నాయకులు భాస్కర్, కృష్ణారెడ్డి, కాశి పాల్గొన్నారు.

మామిడి పూతలో నివారణ చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి- యర్రావారిపాలెం: మామిడి తోటల్లో ముందుగా వస్తున్న మామిడి పూతలో ఎక్కువగా ఆశిస్తున్న తేనె మంచు పురుగు నివారణకు రైతులు చర్యలు చేపట్టాలని హార్టికల్చర్ ఆఫీసర్ శివకుమారి తెలిపారు. సోమవారం హార్టికల్చర్ ఆఫీసర్ శివకుమారి మామిడి తోటలను పరిశీలించి వాతావరణంలో మార్పులు వల్ల 50 శాతం మామిడి పూత ముందే వస్తోందని పేర్కొన్నారు. రైతులు క్రమం తప్పకుండా అసిపేట్, టెంపులు బెంజూరం, కార్బండనిజం నీటికి తగిన మోతాదులో పిచికారీ చేయాలన్నారు. పూతరాని తోటలో బోరాన్ 5 గ్రాములు, యూరియా 5 గ్రాములు, లీటరు నీటిలో కలిపి చెట్టు మొత్తం తడిసేలా పిచికారీ చేయాలని రైతులకు సూచించారు.

మామిడిని పరిశీలిస్తున్న హార్టికల్చర్ ఆఫీసర్

గౌరవనీయ 3దవ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి న్యాయస్థానం, తిరుపతి
ఓ.యస్.నెం.1040/2023

కెనరా బ్యాంక్, తిరుచానూరు శాఖ,
సీనియరు మేనేజరు ప్రాతినిధ్యం ద్వారా ...వాది

V/s

1) M/s జి.యస్.ఎంటర్ప్రైజెస్, రెప్రజెంటెట్ బై ఇట్స్ ప్రొప్రయిటరు ఎమ్.రాజశేఖర్ రెడ్డి మరియు ఇతరులు ...ప్రతివాదులు

3దవ ప్రతివాదికి సమన్లు

మన్నసముద్రం అంకిరెడ్డి తండ్రి లేట్ క్రిష్టారెడ్డి నివాసం, డి.నెం.3-156, కొత్త వీధి, పాడిపేట గ్రామం మరియు పోస్టు, తిరుపతి రూరల్ మం॥

ఇందుమూలముగా మీకు తెలియజేయడ మేమనగా వాది అయిన బ్యాంకు తమ రుణం వసూలు నిమిత్తం పై ప్రతివాదులపై దావా దాఖలు చేసియున్నారు. గౌరవనీయ న్యాయస్థానం 3దవ ప్రతివాదికి సమన్లు పత్రికా ముఖముగా ఆదేశించియున్నారు. కావున పై గౌరవ కోర్టులో 3దవ ప్రతివాది స్వయంగా లేదా తమ న్యాయవాది తరపున గాని తేది. 29.11.2024 ఉదయం 10.30 గం॥లకు హాజరు కావలసినదిగా కోరుడమైనది. అటుల హాజరు కానీ పక్షములో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది. 29.11.2024
(కోర్టువారి ఆదేశాల మేరకు)
గొట్టి గజేంద్ర, బి.ఎ., బి.ఎల్.
న్యాయవాది, తిరుపతి. సెల్: 9000778589

గౌరవనీయ 3దవ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి న్యాయస్థానం, తిరుపతి
ఓ.యస్.నెం.854/2023

కెనరా బ్యాంక్, తిరుచానూరు శాఖ,
సీనియరు మేనేజరు ప్రాతినిధ్యం ద్వారా ...వాది

V/s

1) ఆయిత్ గుండు
2) సి.మధుసూధన్రెడ్డి ...ప్రతివాదులు

1టవ ప్రతివాదికి సమన్లు

ఆయిత్ గుండు తండ్రి దుర్గా ప్రసాద్ నివాసం డి.నెం.12-1/ఎ, ప్రసాంత్ నగర్, తిరుచానూరు, తిరుపతి రూరల్ మండలం

ఇందుమూలముగా మీకు తెలియజేయడ మేమనగా వాది అయిన బ్యాంకు తమ రుణం వసూలు నిమిత్తం పై ప్రతివాదులపై దావా దాఖలు చేసియున్నారు. గౌరవనీయ న్యాయస్థానం 1టవ ప్రతివాదికి సమన్లు పత్రికా ముఖముగా ఆదేశించియున్నారు. కావున పై గౌరవ కోర్టులో 1టవ ప్రతివాది స్వయంగా లేదా తమ న్యాయవాది తరపున గాని తేది. 29.11.2024 ఉదయం 10.30 గం॥లకు హాజరు కావలసినది గా కోరుడమైనది. అటుల హాజరు కానీ పక్షములో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది. 29.11.2024
(కోర్టువారి ఆదేశాల మేరకు)
గొట్టి గజేంద్ర, బి.ఎ., బి.ఎల్.
న్యాయవాది, తిరుపతి. సెల్: 9000778589

www.prajasakti.com
ప్రజాశక్తి



కనీస వేతనం అమలు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ పరిధిలో ఉన్న కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులందరికీ కనీస వేతనం అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. సోమవారం వెటర్నరీ యూనివర్సిటీ కళాశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్ జయచంద్ర, ఆప్కాస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జి చిన్నబాబు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి వెటర్నరీ యూనివర్సిటీ పరిధిలో దాదాపు 200 మంది పైచిలుకు వర్క్ కాంట్రాక్టు కింద పనిచేస్తున్నారు. వీరికి కనీస వేతనం చట్టం ప్రకారం జీతాలు అమలు చేయడం లేదు. అదేవిధంగా ఈ ఎస్ ఐ, పి ఎఫ్ సక్రమంగా అమలు చేస్తున్న పరిస్థితి లేదు. కనీస వేతనం చట్టం ప్రకారం ప్రభుత్వ నిర్ణయించిన రోజు వేతనం 538 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్క్ కాంట్రాక్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శి అలీ ,తులసి, మాతయ్య, జ్యోతి, వాణి పాల్గొన్నారు.

కూటమి బడ్జెట్ కూస్తంతే..!

ప్రాజెక్టులకు అంతంతమాత్రమే.. ◆ **సంక్షేమ పథకాలకు కొరవడిన స్పష్టత**

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో జిల్లాకు కేటాయింపులు అంతంతమాత్రంగానే ఉన్నాయి. గాలేరు-నగరికి రూ.254 కోట్లు, తెలుగుగంగకు రూ.422 కోట్లు కేటాయించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా హంద్రీనీవాకు రూ.867.75 కోట్లు కేటాయించారు. సోమశిల స్వర్ణముఖి లింక్ కెనాల్‌కు రూ.66కోట్లు ఇవ్వనున్నారు. అయితే సంక్షేమ పథకాలకు సంబంధించి నిధుల కేటాయింపు స్పష్టత కొరవడిందన్న విమర్శలున్నాయి. ముఖ్యంగా సూపర్‌సిక్స్ పథకాల నిధులు నామమాత్రంగానే కేటాయించినట్లు ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. విద్యుత్ సర్‌ఛార్జీలు రద్దు చేయకపోవడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది తల్లికి వందనం కార్యక్రమాన్ని అమలు చేస్తారో లేదో స్పష్టత లేదు.

కనీస మద్దతు ధర ఎక్కడ

టి.జనార్ధన్, ఎపి రైతుసంఘం

ఎన్నికల సందర్భంగా సిఎం చంద్రబాబునాయుడు కనీస మద్దతు ధర ఇస్తామని ప్రకటించారు. అయితే బడ్జెట్లో పొందుపరచకపోవడం దుర్మార్గం. రైతులకు అంతంతమాత్రమే నిధులు కేటాయించారు. ప్రాజెక్టులకు పూర్తిస్థాయిలో నిధులివ్వలేదు. తక్కువ నిధులు కేటాయించడంతో ఈ ప్రాజెక్టులు ఎపుడు పూర్తవుతాయో తెలియని పరిస్థితి. కూటమి ప్రభుత్వం రైతులతో, సామాన్య ప్రజలతో ఆడుకోవడం మానుకోవాలి. కనీస మద్దతు ధరతో పాటు, ఉచిత విద్యుత్ సకాలంలో సరఫరా చేస్తామని, విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెప్పకపోవడం దారుణం.

'సూపర్ సిక్స్' అమలు ఎక్కడ?

వి.నాగరాజు, సిపిఎం



కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎప్పటినుంచి అమలు చేస్తారో చెప్పనేలేదు. బడ్జెట్‌లో కనీస ప్రస్తావన లేకపోవడం ప్రజల నమ్మకాన్ని దెబ్బతీయడమే. ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగం అంతా ఆత్మస్తుతి, పరనిందలతో సాగింది. అనేక పేరాల్లో ముఖ్యమంత్రిని కీర్తించడం, గత ప్రభుత్వ వైఫల్యాన్ని వర్ణించడానికే సరిపోయింది. సబ్‌ప్లాన్‌గా దళితులకు 6.28, గిరిజనులకు రూ.2.56 శాతం మాత్రమే కేటాయించారు. మహిళా శిశు సంక్షేమానికి రూ.4,285 కోట్లు మాత్రమే ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న అంగన్ వాడీ వర్కర్లు, హెల్పర్లకు వేతన పెంపు హామీ లేదు. సంక్షేమ పింఛన్ల పెంపు, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు ప్రయాణం చెప్పనేలేదు.

వేతన జీవుల ప్రస్తావన లేదు : కందారపు మురళి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి

టిడిపి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో వేతనాలు, కార్మిక సామాజిక భద్రత ప్రస్తావనే లేదు. అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం వంటి స్కీం కార్మికలుకు డిఎ సౌకర్యం లేనందున వారికి రెండేళ్లకు ఒకసారి వేతనాలను పెంచాల్సిన బాధ్యతను పూర్తిగా విస్మరించారు. వారికి వేతనాలు పెంచి ఐదేళ్లయ్యింది. 50 లక్షల మంది షెడ్యూల్ ఎంప్లాయిమెంట్‌లో పనిచేసే కార్మికుల వేతనాలను ఐదేళ్లకోసారి పెంచాలని ఉన్నా 2006 తరువాత వారి వేతనాలను ప్రభుత్వాలు పెంచలేదు. ధరలు 300 శాతం పెరిగినా కనీస వేతనాలపెంపు ప్రతిపాదనే లేదు.

పరిశోధక విద్యార్థులకు రూ.15వేల ఫెలోషిప్ ఇవ్వాలి : అశోక్‌కుమార్, స్కాలర్, ఎస్‌ఎఫ్‌ఐ

ఈ విద్యా సంవత్సరానికి ఉన్నత విద్యకు 2326 కోట్ల రూపాయలను ప్రభుత్వం ప్రకటించింది. అందులో భాగంగా యూనివర్సిటీలకు బడ్జెట్ కేటాయించింది. రాష్ట్రంలో ప్రభుత్వ యూనివర్సిటీల్లో దాదాపు 4వేల మందిపైన పరిశోధక విద్యార్థులు ఎటువంటి ఫెలోషిప్ లేకుండా పరిశోధనలు కొనసాగిస్తున్నారు. ప్రతి సంవత్సరం వీరికి కాలేజీ ఫీజులు, మెస్ బిల్లుల రూపంలో ఖర్చు దాదాపు 50వేలు అవుతుంది. ఆర్టికల్స్ ప్రచురించడానికి డబ్బులు సరిపోక చాలా మంది పరిశోధక విద్యార్థులు మధ్యలోనే పిహెచ్‌డిలను వదిలేస్తున్నారు. బడ్జెట్‌లో రూ.15వేల రూపాయలు ఫెలోషిప్ ఇస్తారని ఆశించాం. మా ఆశలపై కూటమి ప్రభుత్వం నీళ్లుపోసింది.

నిరుద్యోగ యువతకు అన్యాయం: యార్లపల్లి గోపి, కాంగ్రెస్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో నిరుద్యోగ యువతకు అన్యాయం చేశారు. యువతకు ఉపాధి అవకాశాలు, కొత్త పరిశ్రమల ఏర్పాటు, సాగు తాగునీటి కేటాయింపుల్లోనూ నిధులు అంతంత మాత్రమే కేటాయించారు. విద్యుత్ చార్జీల పెంపు రద్దు బడ్జెట్లో పొందుపరచకపోవడం ప్రజలపై భారాలు పడే అవకాశం ఉంది. ఎన్నికల హామీలను కూటమి ప్రభుత్వం సక్రమంగా అమలు చేయడం లేదు. మూతపడిన పరిశ్రమలు తెరిపించే పద్ధతి బడ్జెట్లో పొందుపరచకపోవడం ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడని బడ్జెట్.

సామాన్యులకు మేలు : ఎస్.మహబూబ్‌బాషా, టిడిపి రాష్ట్ర మైనార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్యులకు మేలు జరిగేలా ఉంది. అన్ని వర్గాల ప్రజలకు లబ్ది జరగనుంది. ముఖ్యంగా మైనార్టీల అభ్యున్నతికి అధిక నిధులు కేటాయించారు. వివిధ కులాల వారికి బడ్జెట్‌లో నిధులిచ్చారు. విద్య, వైద్యం, సాగు, తాగునీటికి, ఇతర సంక్షేమ పథకాలకు పెద్దఎత్తున నిధులు కేటాయించారు. తిరుపతి అభివృద్ధికి ప్రత్యేకంగా నిధుల కేటాయింపు సంతోషంగా ఉంది.

మా భూమే...మా ప్రాణం..!

- కేసులు పెట్టినా భయపడేది లేదు
- చావనైనా చస్తాం భూమి వదులుకోం
- అనుభవ భూమిపై అధికారుల పెత్తనం
- పట్టాలివ్వని స్థానిక ప్రజాప్రతినిధులు

'పెద్ద కళత్తూరు గ్రామ సమీపంలో అటవీ భూమి ఆనుకుని 100 ఎకరాల భూమి ఉంది.. 150 మంది దళిత గిరిజనులం చెట్టు పుట్ట కొట్టి మూడు దశాబ్దాలుగా సాగుచేసుకుంటున్నాం.. దశాబ్దాలుగా మా అనుభవంలోనే ఈ భూమి ఉంది.. అయితే అధికారులు మారినప్పుడల్లా మాపై జులుం ప్రదర్శిస్తున్నారు.. కేసులు పెడతామని బెదిరిస్తున్నారు.. భూములనే నమ్ముకున్న మాకు వేరే జీవనాధారం ఏమీ లేదు.. సాగు భూములకు పట్టాలిచ్చి దళిత గిరిజనులను ఆదుకోవాల్సిన అధికారులు వేధింపులకు పాల్పడుతున్నారు.. వారి వేధింపులు భరించలేక చచ్చిపోవాలనిపిస్తోంది' అంటూ దళిత గిరిజనులు వాపోయారు.. తాజాగా రెండు రోజుల క్రితం దళిత యువకులు సెల్‌టవర్ ఎక్కి చచ్చిపోతామని బెదిరించారు. పురుగుల మందు తాగి చచ్చిపోతామని మరికొంతమంది వాపోతున్నారు. చావు తప్ప మాకు మరో దారి లేదని అశ్రునయనాలతో అర్థిస్తున్నారు.

ప్రజాశక్తి - కెవిబిపురం

మూడు దశాబ్దాలుగా ఈ సాగు భూమి దళిత గిరిజనుల అనుభవంలోనే ఉంది. గతంలోనూ ఫారెస్టు అధికారులు ఈ భూమి అంతా ఫారెస్టు, రెవెన్యూకు చెందుతుందని, సాగు చేయరాదంటూ వేధింపులకు పాల్పడ్డారు. అయితే దళితులు పోరుబాట పట్టడంతో స్థానిక ఎంఎల్ఎ, ఎంపి గ్రామానికి వచ్చి ఫారెస్టు అధికారులతో మాట్లాడి దళితుల జోలికి వెళ్లకూడదని సమస్య సద్దుమణిగేలా చేశారు తప్ప, పట్టాలిచ్చి శాశ్వత పరిష్కారం చూపలేకపోయారు. దీంతో అధికారులు మారినప్పుడల్లా వారి కథ మొదటికొస్తుంది. బదిలీపై వచ్చిన ప్రతి అధికారి ఆ భూములపై జులుం ప్రదర్శించేవారే. భూములు ఖాళీ చేయకపోతే కేసులు పెడతామని బెదిరించేవారే. అధికారుల వేధింపులు భరించలేక దళిత యువకులు కొంతమంది ఇటీవల సెల్‌టవర్ ఎక్కి దూకేందుకు ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న తహశీల్దార్ అక్కడికి చేరుకుని వారిని కాపాడే ప్రయత్నం చేశారు. అయినా వారు వినకపోవడంతో తమ పై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఆర్‌డిఒ, సిఐ, ఫారెస్టు బృందం సంఘటనా స్థలానికి చేరుకుని సెల్‌టవర్‌పై నుంచి దళితులను కిందకు దింపారు.

తాతల కాలం నుంచి అనుభవంలో ఉంది : నాగరాజు, బాధితుడు

కళత్తూరు రెవెన్యూ బ్లాక్ నంబర్ 4లో 2,500 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అయితే ఈ భూమిలో మాతాతల కాలం నంఉచి సాగు చేస్తున్నాం. అయితే ఇపుడు ఫారెస్టు అధికారులు ఈ భూమి ఫారెస్టు, రెవెన్యూకు చెందుతుందని చెబుతున్నారు. ఫారెస్టు ఆగడాలు శృతిమించి పోతున్నాయి.

కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారు : డేవిడ్, మాజీ జడ్‌పిటిసి

అనేక సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నాం. ఇపుడు ఆ భూముల సాగుపై అధికారులు అభ్యంతరం పెడుతున్నారు. కేసులు పెడతామని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగం న్యాయం చేయాలి.

మా గ్రామ ప్రజలకు న్యాయం జరగకపోతే ఆత్మహత్యలే శరణ్యం. ప్రతిఏటా ఖరీఫ్, రబీ సీజన్లో వ్యవసాయానికి సన్నద్ధం చేస్తుంటే వెంటనే అధికారులు రంగంలోకి దిగి భయపెడుతున్నారు.

పేదలపై జులుమేంటి : నూకతోటి రాజేష్

అనేక సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఆదివాసీలు, భూమిలేని నిరుపేదలు ఈ భూములను సాగు చేసుకుంటున్నారు. భూములు సాగు చేసుకుంటున్న ప్రతిసారీ ఇదే తంతు నడుస్తోంది. దీనికి పరిష్కారం లేకుండా పోయింది. దయచేసి సమస్యను జఠిలం చేయకుండా ప్రజాప్రతినిధులు చొరవ చూపి ఫారెస్టు, రెవెన్యూ సమన్వయంతో ఉమ్మడి సర్వే చేసి న్యాయం చేయాలి. రేంజర్ వైఖరి వల్లనే బాధితులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దళితులు సాగు చేసే భూములపైనే అధికారులు కన్నెర్రజేస్తున్నారు. అదే పెత్తందారులు వేలాది ఎకరాలు ఆక్రమించుకుంటున్నా పట్టించుకునే దిక్కులేదు.

పెంచిన కరెంటు ఛార్జీలను వెంటనే రద్దు చేయాలి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ తిరుపతిలోని ఏపీఎస్పీ డీసీఎల్ కార్యాలయం ఎదుట తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో సోమవారం భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలనే నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల గురవం బాబు మాట్లాడుతూ 2024 ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ఓట్ల కోసం ప్రజలకు ఆచరణ సాధ్యం కాని హామీలను ఇచ్చారన్నారు. ఇందులో భాగంగా విద్యుత్ ఛార్జీలను పెంచమని ప్రకటించారని, అయితే అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కాకముందే పేద, మధ్యతరగతి ప్రజలపై మోపారన్నారు. దాదాపు రూ. 6 వేల కోట్లు విద్యుత్ సర్దుబాటు చార్జీలను మోపడం దారుణ మన్నారు. ఇది ప్రజలను నమ్మించి మోసం చేయడమేనని ఆయన విమర్శించారు. పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, ఏఐసీసీ బీసీ సెల్ కోఆర్డినేటర్ మురళీకష్ణ, పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి సుప్రజ, తిరుపతి జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు చిత్తూరు శివశంకర్ పాల్గొన్నారు.

ఇంటింటి చెత్త సేకరణ పక్కాగా చేపట్టాలి : కమిషనర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో ఇంటింటి చెత్త సేకరణ పక్కగా చేపట్టాలని కమిషనర్ ఎన్.మౌర్య ఆరోగ్య శాఖ విభాగం అధికారులను ఆదేశించారు. గత వారం పి.జి.ఆర్.ఎస్. లో వచ్చిన వినతుల పరిష్కారం, నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ, పన్నుల వసూళ్ల తదితర అంశాలపై నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో సోమవారం కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఇంటింటి చెత్త సేకరణ పక్కగా నిర్వహించాలని అన్నారు. అన్ని వీధుల్లోకి వాహనాలు నిర్దిష్ట సమయంలో వెళ్లేలా, వాహనంతో పాటు శానిటరీ సెక్రటరీ వెళ్లేలా చర్యలు చేపట్టాలని అన్నారు. వాహనాలు మరమ్మతులు గురైతే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ఎక్కడైనా చెత్త సేకరణ జరగలేదని ఫిర్యాదులు అందితే ఆ ప్రాంతంలో సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్స్ సేతుమాధవ్, రవి పాల్గొన్నారు.

ఎల్లమందలో 'మైనర్ల' హైడ్రామా..!

ప్రజాశక్తి - తిరుపతి సిటి

ఇద్దరు మైనర్లు తమ మధ్య ఉన్న ప్రేమను కప్పిపుచ్చేందుకు గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు దాడి చేసినట్లు కట్టుకథ అల్లారని, ఎల్లమంద ఘటనలో బాలికపై ఎలాంటి అత్యాచారం జరగలేదని జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు తెలిపారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ యర్రావారిపాళెం, యల్లమంద గ్రామ ఘటన పై పోలీసులు అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేసి పూర్తి ఆధారాలతో బాలికను విచారించగా బాలికపై అత్యాచారం జరగలేదు అని తేలిందని తెలిపారు. ఎల్లమంద జడ్పీ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న బాలుడు, బాలిక స్నేహితులని, ఈ నెల 4 తేదీన సాయంత్రం ముందుగానే అనుకున్న ప్రకారం స్కూల్ నుండి ఇంటికి వెళ్ళు మార్గంలో కలుసుకున్నారు. అక్కడ ఆలస్యం కావడంతో తమ తల్లిదండ్రులు తమను వెతుక్కుంటూ వస్తున్నారని తెలుసుకున్న వీరు పథకం ప్రకారం తమ తల్లితండ్రుల వద్ద తమ వ్యవహారాన్ని కప్పిపుచ్చాలనే ఉద్దేశ్యంతో, తనపై ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ముసుగు వేసుకుని ఒక మోటారు సైకిల్ పై వచ్చి దాడి చేసినారని, తల్లిదండ్రులతో నమ్మించింది. తరువాత తల్లిదండ్రులు ఆ అమ్మాయిని యల్లమంద ప్రాథమిక వైద్య కేంద్రం కు తీసుకొని వెళ్ళారు. అదే సమయంలో పోలీసులకి అందిన సమాచారంపై స్థానిక యర్రావారిపాలెం పోలీస్ స్టేషన్ యస్.ఐ, మహిళా కానిస్టేబుల్ సిబ్బంది భాకరాపేట సి.ఐ, సత్వరమే అక్కడికి చేరుకున్నారు. ప్రాథమిక వైద్య కేంద్రంలో ఉన్న మహిళా నర్స్, డాక్టర్ సహకారంతో ప్రాథమిక సమాచారాన్ని సేకరించడానికి ప్రయత్నించారని వెల్లడించారు. అనంతరం మెరుగైన చికిత్స, వైద్య పరీక్షల నిర్ధారణ కోసం బాలికను తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో సహా తిరుపతిలోని మెటర్నిటీ హాస్పిటల్ కు తరలించి అప్పటికప్పుడే వైద్యులతో తగిన నిర్ధారణ పరీక్షలు పూర్తి చేశామన్నారు. పోలీసు విచారణలో బాలిక తన స్నేహితుడుని కాపాడాలి అనే ఉద్దేశంతోనే, బాలిక కట్టుకథ చెప్పినట్లు తేలింది. బాలిక వాంగ్మూలం ఆధారంగా తన తోటి విద్యార్థి, స్నేహితుడు అయిన మైనర్ అబ్బాయిని అదుపులోకి తీసుకొని, జువైనల్ హోమ్ కు తరలిస్తున్నాము. ఇదీ జరిగిన వాస్తవం అని, పోలీసులు ఎన్నో ఆటంకాలు ఎదురైనా సంయమనంతో దర్యాప్తు నిర్వహించి కేసును ఛేధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు, రవి మనోహర చారి, చంద్రగిరి డిఎస్పి ప్రసాద్, యర్రా వారి పాలెం పోలీసులు పాల్గొన్నారు.

రేణిగుంట సిపిఎం కన్వీనర్‌గా కె.హరినాథ్

ప్రజాశక్తి - రేణిగుంట

రేణిగుంట- ఏర్పేడు ప్రాంత సిపిఎం కన్వీనర్‌గా కె.హరినాథ్ ఎన్నికయ్యారు. సోమవారం రేణిగుంట సిపిఎం కార్యాలయంలో కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య ఆధ్వర్యంలో ప్రాంతీయ మొదటి మహాసభ జరిగింది. పాంచాలి నగర్ లో సీనియర్ కామ్రేడ్ వెంకటరమణ ఇంటి వద్ద పార్టీ సభ్యుల తో ప్రతినిధుల సభ ఎస్. కరీముల్లా అధ్యక్షతన జరిగింది. కమిటీ సభ్యులుగా ఈశ్వరమ్మ, సత్య శ్రీ, సెల్వరాజు, ఎంపీటీసీ సభ్యురాలు రాజేశ్వరి, రంగయ్య, కరీముల్లా, బాలకష్ణ, రాజేంద్ర ఆహ్వానితులుగా సీనియర్ కామ్రేడ్ వెంకటరమణను ఈ మహాసభ లో పార్టీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రేణిగుంట- ఏర్పేడు ప్రాంత కమిటీ సభ్యులు

ఏడు గంగమ్మల ఉత్సవ కమిటీ 'దందా'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

తర తరాలుగా.. ఆచారంగా వస్తున్న ఏడు గంగమ్మల జాతర ఉత్సవ కమిటీలో రాజకీయ జోక్యం తగదని శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు. కొందరు అధికార పార్టీ నేతలు అసలు ఉత్సవ కమిటీని పక్కన పెట్టి, తామే నిర్వాహకులమంటూ దందాలకు పాల్పడుతున్నారంటూ మండిపడ్డారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. గత పాలకులెవ్వరూ ఏడు గంగమ్మల జాతర కమిటీల విషయంలో జోక్యం చేసుకోలేదన్నారు. జాతర చాటింపు దశలో ఉండగా ఎమ్మెల్యే పేరిట కొత్త కమిటీలు వేస్తామని చెప్పడం విడ్డూరమన్నారు. ఏడుగంగమ్మల జాతరకు ఉన్న ప్రతిష్ట దృష్ట్యా తాను రాష్ట్ర పండుగగా గుర్తింపు తెస్తూ జీవో తీసుకురావడం జరిగిందనీ, ఆ ప్రతిష్టను దెబ్బ తీయొద్దని హితవు పలికారు. మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, పఠాన్ ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

శ్మశానానికి దారి కల్పించండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి



చోడవరం గ్రామ శ్మశానానికి దారి సౌకర్యం కల్పించాలని టీడీపీ బీసీ సెల్ తొట్టంబేడు మండల అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ కోరారు. సోమవారం ఆయన గ్రామస్తులతో కలిసి ఆక్రమణకు గురైన చోడవరం గ్రామ శ్మశాన దారి గురించి తహశీల్దార్ మధుసూదన్ రావుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చోడవరం శ్మశానానికి గతంలో నాలుగు అడుగుల మేర దారి ఉండేదన్నారు. అయితే కాలక్రమేణా కొందరు ఆ దారిని ఆక్రమించుకుని పొలాల్లో కలిపేసుకున్నట్లు వాపోయారు. ఫలితంగా గ్రామంలో ఎవరైనా మరణిస్తే దహనక్రియల నిర్వహణ కోసం శ్మశానానికి వెళ్లాలంటే నరకం కనపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి దారి ఆక్రమణపై సమగ్ర సర్వే జరిపి శ్మశానానికి శాశ్వత దారి సౌకర్యం కల్పించాలని కోరారు.

ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో వర్చువల్‌గా ప్రసంగిస్తున్న డిజిపి డి.తిరుమలరావు

సైబర్ క్రైంపై సమిష్టి పోరాటం : డిజిపి

ప్రజాశక్తి - క్యాంపస్

'క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ చిల్డ్రన్, డ్రగ్స్, సైబర్ క్రైమ్ నేరాలపై సమిష్టిగా పోరాడుదాం' అని రాష్ట్ర డిజిపి సి.హెచ్. ద్వారకా తిరుమలరావు పిలుపునిచ్చారు. స్థానిక శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, మహిళా వర్సిటీ విసి ఆచార్య వి.ఉమతో కలిసి సైబర్ క్రైమ్, డ్రగ్స్, క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ పై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి మంగళగిరి డిజిపి కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో రాష్ట్ర డిజిపి సి.హెచ్. ద్వారకాతిరుమలరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 900 పాఠశాల, కళాశాలల్లో నుంచి సుమారు 60 వేల మంది విద్యార్థులు జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఒకే వేదిక పైకి వచ్చి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం ఒక అరుదైన కార్యక్రమం అన్నారు. ప్రస్తుత రోజుల్లో సైబర్ క్రైమ్ ద్వారా నేరాలు పెరిగిపోతున్నాయని, వీటిని కట్టడి చేయాల్సిన అవసరం సమాజంలోని అందరిపై ఉందని తెలిపారు. సైబర్ క్రైమ్ ద్వారా వందల కోట్ల రూపాయలలో ఆర్థికంగా నష్టపోతున్న బాధితులు ఎంతోమందిని ఉన్నారని తెలిపారు. సైబర్ నేరగాళ్ల వలలో పడి మోసపోవద్దని, మొబైల్ ఫోన్ లకు వచ్చే ఎస్ఎంఎస్ ఓటిపిలపై జాగ్రత్త వహించేలా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. తమ మొబైల్ ఫోన్ కి వచ్చే వీడియో కాల్స్ మీద పాఠశాలల, కాలేజీ అమ్మాయిలు జాగ్రత్త వహించాలని అన్నారు. క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్ వంటి అంశాల మీద రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా దష్టి పెట్టిందని, ఈ కేసులను త్వరగా పూర్తి చేయుటకు ప్రత్యేక కోర్టులను సమీప భవిష్యత్తులో ఏర్పాటు అవుతాయన్నారు. ప్రతి విద్యార్థులు, అమ్మాయిలు తమ మొబైల్ ఫోన్ లోకి వచ్చే మెసేజ్ లపై రిప్లై ఇవ్వాల్సిన అవసరం లేదని, ఎలాంటి ప్రలోభాలకు గురి అవకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. అమ్మాయిలు మహిళలు అనవసరంగా వైఫై, ఇంటర్నెట్ లను వాడకుండా ఉండాలని తెలిపారు. రాష్ట్రంలో గంజాయి సాగును నిర్మూలించి నిర్వాసితులకు ప్రత్యామ్నాయ పంటలను మెరుగైన జీవన సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసి పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విసి ఆచార్య ఉమ, అదనపు ఎస్పీలు వెంకట్రావు పరిపాలన, రవిమనోహరచారి, మహిళా పోలీసు స్టేషన్ డీఎస్పీ శ్రీలత, మహిళా వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. రజిని, సైబర్ క్రైమ్ పోలీస్ సిబ్బంది, పలు విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ అర్జీదారుల్లో అసంతృప్తి

ప్రజాశక్తి- తిరుపతి (మంగళం)

క్షేత్ర స్థాయిలో పరిష్కారం కాని సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున ప్రజలు అర్జీలు చేతబట్టి తరలివస్తున్నారు. అయితే సమస్య పరిష్కారం కాకపోవడంతో అర్జీదారుల్లో అసంతృప్తి కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ఇతర శాఖల అధికారులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ వినతులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా అధికారులకు సూచించారు. అయితే 'యథారాజా...తథా ప్రజ' అన్న చందంగా అర్జీదారుల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నది వారి ఆవేదన.

ఇంటి పన్నులను కట్టించుకోవడం లేదు : జి.సుజాత, అంబేద్కర్ కాలనీ, మల్లంగుంట, తిరుపతి రూరల్

ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన అధికారే తమ ఇళ్లకు సంబంధించి తాను కొలుగోలు చేశానని, ఇంటి పన్నులను కట్టించుకోవద్దని క్షేత్రస్థాయి సిబ్బందికి ఆదేశాలు ఇస్తోంది. తిరుపతి రూరల్ మల్లంగుంట పంచాయతీ అంబేద్కర్ కాలనీలో ఇంటి నెంబర్ 6-64(అసెస్మెంట్ నెంబర్ 1138), ఇంటి నెంబర్ 6-29(అసెస్మెంట్ నెంబర్ 603) ద్వారా పంచాయతీకి ప్రతి ఏటా పన్నులను చెల్లిస్తూ ఉన్నాను. అయితే ఈఓపిఆర్ డి మాలతి (ప్రస్తుతం పాకాల మండలంలో పనిచేస్తున్నారు) ఈమె 2008లోనే తనకు చెందిన ఇళ్లను కొన్నానని చెబుతూ తన ఇళ్లను స్వాధీనం చేసుకోవడానికి రాయబారాలు పంపిస్తోంది. మల్లం గుంట పంచాయతీ బిల్ కలెక్టర్ హేమాద్రి, గ్రామపంచాయతీ కార్యదర్శి బాలసుబ్రమణ్యం ఎన్నిసార్లు అధికారులకు వినతులు ఇచ్చినా సరైన సమాచారాన్ని జిల్లా ఉన్నతాధికారికి చేరనీయడం లేదు. దీంతో నాకు తగిన న్యాయం జరగడం లేదు. ప్రభుత్వ అధికారి అయి ఉండి ఇలా 2021 నుండి నా ఇళ్లకు సంబంధించి పన్నులు కట్టించుకోకుండా ఇబ్బందులను సష్టిస్తున్నారు. సంబంధిత అధికారిణిపై చర్యలు తీసుకొని పన్నులు కట్టించుకునే విధంగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అన్యాయంగా మా ఇళ్లను కూల్చారు : వి.వెంకటరమణ, పద్మావతిపురం, తిరుపతి



రేణిగుంట మండలం కరకంబాడి గ్రామ లెక్క దాఖలా సర్వేనెంబర్ 542లో గల భూమిలో 2012వ సంవత్సరంలో 47 మందికి పట్టాలు మంజూరు చేశారు. అయితే పట్టాలు పొందిన తాము ఇళ్లను నిర్మించుకొని నివాసాలు ఉంటే, కె. శంకర్ రెడ్డి, మంగమ్మ మరికొంతమంది కలిసి తమ ఇళ్ళను అన్యాయంగా జెసిబి యంత్రాల సహాయంతో కూల్చివేశారు. మాకు ఇచ్చిన పట్టాలు జెన్యూన్ అని రేణిగుంట తాసిల్దార్ వారు గత ఏడాది డిసెంబర్ 15వ తేదీన ధ్రువీకరణ పత్రాలను అందించారు. ఇళ్లను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరుతున్నాను.